క్లుప్తంగా

ఎమ్మెల్యే కృష్ణదాస్‌కు ఆహ్వానం



ఎమ్మెల్యే కృష్ణదాస్‌కు ఆహ్వానం పలుకుతున్న ఆలయ సిబ్బంది, కమిటీ సభ్యులు

నరసన్నపేట: శ్రీకాకుళం పట్టణంలోని అరసవల్లి సూర్యనారాయణ స్వామి ఆలయ ప్రాంగణంలో ఉన్న కోనేరు పనులకు ఈ నెల 21న శంకుస్థాపన చేయనున్నారని, ఈ కార్యక్రమానికి హాజరుకావాలని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్‌కు ఆలయ సిబ్బంది, కమిటీ సభ్యులు శనివారం ఆహ్వానం పలికారు. ఆలయ సూపరింటెండెంట్ చక్రవర్తి, బోర్డు సభ్యులు గోవిందరావు, జె.శ్రీనివాసరావులు పోలాకి మండలం మబగాం వచ్చి ఆహ్వాన పత్రం ఎమ్మెల్యేకు అందజేశారు. ఆలయ సూపరింటెండెంట్ మాట్లాడుతూ చెరువు అభివృద్ధికి రూ.4 కోట్ల నిధులు వచ్చాయని తెలిపారు.

నేటినుంచి ధనుర్మాస ఉత్సవాలు



ప్రత్యేకంగా అలంకరించిన స్వామివారి మూలవిరాట్

పాతపట్నం: మండలంలోని రీడిపుడి కళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం నుంచి ధనుర్మాస ఉత్సవాలు ప్రారంభించనున్నట్లు అర్చకులు రామానుజాచార్యులు తెలిపారు. నెల రోజులపాటు ఉత్సవాలు నిర్వహిస్తామన్నారు. వైకుంఠ ఏకాదశి నాడు ఉత్తర ద్వార దర్శనం, ఎర్ర కలువలతో లక్షార్చన, విశేష పుష్పాభిషేకం, గోదా రంగనాథ స్వామి కల్యాణం, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయాన్ని, మూల విరాట్‌ను ప్రత్యేకంగా అలంకరించారు.

కళ్లద్దాల పంపిణీ



కళ్లద్దాలు పంపిణీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ -శివానందమూర్తి

నరసన్నపేట: కంటి వెలుగు పథకం ఆవ్వాతాతలకు ఎంతో ఉపయోగమని మండల పరిషత్ ఉపాధ్యక్షుడు జి.వి.శివానందమూర్తి తెలిపారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా కంటి తనిఖీలు చేయించుకున్న వారికి నేడుగా గ్రామ వెలనెస్ కేంద్రాలకు కళ్లద్దాలు సరఫరా చేశారు. ఈ కార్యక్రమాన్ని సిందువాడలో శనివారం వైఎస్సార్‌సీపీ ప్రారంభించారు. ప్రతి పేదవానికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పెద్ద దిక్కుగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు, ఎంఎల్‌హెచ్‌పీ పాల్గొన్నారు.

8 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు



ధాన్యం నిల్వలను పరిశీలిస్తున్న తహసీల్దార్

పాతపట్నం: మండలంలోని 8 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్టు తహసీల్దార్ హనుమంతరావు తెలిపారు. సారవకోట, అలుదు, బుడిదీ గ్రామాల్లో ఉన్న ఆయా మిల్లులకు వెళ్లి శనివారం ధాన్యం నిల్వలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో నిర్దిష్ట లక్ష్యం లేకుండా ధాన్యం కొనుగోలు చేయడుతున్నామన్నారు. సాంకేతిక సమస్యలు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని, వాటిని త్వరలో పరిష్కరించనున్నట్టు తెలిపారు. సీఎస్‌డీటీ గణేష్ ఉన్నారు.

సీఎం జగన్‌తోనే అభివృద్ధి



సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

సరుబుజ్జిలి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తోనే అభివృద్ధి సాధ్యమని ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. మండలం పరిధిలోని ఉప్పినివలస గ్రామ సచివాలయం ఆవరణలో శనివారం ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సచివాలయం పరిధిలో ఈ నాలుగున్నరేళ్లలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు



పొందూరు: సంక్షేమ పథకాలను వివరిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

- శాసన సభ స్పీకర్ తమ్మినేని సీతారాం
- గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి విశేష స్పందన



సరుబుజ్జిలి: బూర్జ మండలం డొంకలపర్తలో ఆర్‌బీకేను ప్రారంభిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

పొందూరు: గ్రామాల్లో ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. మండలంలోని కేశవదాసుపురం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికీ వెళ్లి సమస్యలు తెలుసుకున్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం నాలుగున్నరేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. పాదయాత్రలో ప్రజల కష్టాలను చూసి నవరత్నాలు ప్రవేశపెట్టారని చెప్పారు. బడుగు, బలహీన వర్గాల్లో అర్హులందరికీ సంక్షేమ పథకాలను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేరువ చేశారన్నారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా పరిపాలన చేస్తున్నారన్నారు. అర్హత ఉండి ఇంకా పథకాలు అందకపోతే సంబంధిత గ్రామ వలంటీర్లకు, సచివాలయ సిబ్బందికి తెలియజేయాలన్నారు. పథకాల కోసం ఎవరికీ ఎటువంటి లంచాలు ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. గ్రామాల్లో ప్రతి కుటుంబాన్ని కలిసే అవకాశం ప్రభుత్వం కల్పించడ ఎంతో ఆనందంగా ఉందన్నారు. జగనన్నను మరోసారి సీఎంను చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పప్పల రమేష్‌కుమార్, పార్టీ నాయకులు బల్లి నాగేశ్వరరావు, బాడాన సునీల్‌కుమార్, మొకర శంకర్, లింగాల చిరంజీవి, ఎర్నేద రాజు, మొకర జనార్దన, చింతపల్లి వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

రైతుబాంధవుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

రైతుభరోసా కేంద్రాన్ని ప్రారంభించిన స్పీకర్ తమ్మినేని..

సరుబుజ్జిలి: వ్యవసాయరంగానికి అగ్రపీఠం వేస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతుబాంధవుడిగా మారారని శాసన సభ స్పీకర్ తమ్మినేని సీతారాం తెలిపారు. బూర్జ మండలంలోని డొంకలపర్తలో రైతు భరోసా కేంద్రాన్ని శనివారం ప్రారంభించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో స్పీకర్ మాట్లాడుతూ.. ఉచిత బీమా, రైతు భరోసా, వడ్డీ రాయితీ అందించి రైతు సంక్షేమానికి సీఎం జగన్ అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని గుర్తుచేశారు. యంత్ర సేవా పథకం ద్వారా కస్టమర్ హైరింగ్ సెంటర్లు ఏర్పాటుచేసి రాయితీపై ట్రాక్టర్లు అందించి రైతన్నలను ఆర్థికంగా బలోపేతం చేస్తున్నామని తెలిపారు. శాసనమండలి విప్, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్, ఎంపీపీ కర్నేని దీప, మండల ప్రత్యేకాధికారి కర్నేని నాగేశ్వరరావు, టీడీపీ రాష్ట్ర డైరెక్టర్ అందావు గోవిందరావు, జెడ్పీటీసీ సభ్యుడు బెజ్జిపురం రామారావు, వైస్ ఎంపీపీలు బుడుమూరు సూర్యారావు, కృష్ణమూర్తి, సచివాలయ కోఆర్డినేటర్ గుమ్మడి రాంబాబు, డీసీఎంఎస్ మెంబర్ జల్లు బలరామనాయుడు, స్థానిక సర్పంచ్ వావిలపల్లి ప్రభావతి, తహసీల్దార్ సనపల రమణారావు, ఎంపీడీఓ రవీంద్రబాబు పాల్గొన్నారు.

పాతపట్నం చేరుకున్న ప్రజాచైతన్య యాత్ర



ప్రజాచైతన్య యాత్ర వాహనంతో జయకుమార్

పాతపట్నం: వైఎస్సార్ జిల్లా ఇడుపులపాయలోని దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఘాట్ వద్ద నుంచి ప్రారంభించిన 100 రోజుల ప్రజా చైతన్య యాత్ర శనివారం పాతపట్నం చేరుకుంది. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అభిమాన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు కాపూరి జయకుమార్ ఈ యాత్ర చేపట్టారు. ఇప్పటివరకు 96 రోజుల పాటు 26 జిల్లాల్లో యాత్ర చేపట్టానని జయకుమార్ తెలిపారు. ఒక్కో జిల్లాలో నాలుగు రోజుల చొప్పున యాత్ర చేపడుతున్నానన్నారు. ఈ నెల 21న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజున ఇచ్ఛాపురంలో ఉన్న పాదయాత్ర పైలాన్ వద్దకు చేరుకుని యాత్ర ముగిస్తానన్నారు. సీఎం జగన్ పాలనలో దళితులు, బడుగు, బలహీనవర్గాలు, మైనార్టీలు, ఎస్సీలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. రాజకీయ పదవుల్లోనూ 87 శాతం మందికి ప్రయోజనం కల్పించిన జగనన్నను మళ్లీ సీఎంను చేసుకోవాలన్నారు.

ప్రభుత్వ స్థలంలో బోర్డు తొలగింపు

- అప్రమత్తమైన అధికారులు, పోలీసులు
- బోర్డు బంగ్లా స్థలం వద్ద ప్రైవేట్ వ్యక్తుల రాద్ధాంతం



పోలీసులతో వాగ్వివాదానికి దిగిన ప్రైవేట్ వ్యక్తులు

నరసన్నపేట: స్థానిక బజారు వీధి వద్ద ప్రభుత్వానికి చెందిన విలువైన బోర్డు బంగ్లా స్థలం వద్ద శనివారం రాద్ధాంతం జరిగింది. అధికారులు పెట్టిన బోర్డును కొందరు వ్యక్తులు తొలగించారు. ఈ స్థలానికి రక్షణగా ప్రభుత్వ నిధులతో నిర్మించిన గోడను ధ్వంసం చేశారు. దీనిని స్థానికుల ద్వారా తెలుసుకున్న ఈఓపీఆర్డీ రామకృష్ణారావు, వీఆర్వోలు తాతబాబు, రాంబాబు, ఇతర సిబ్బంది వెంటనే అప్రమత్తమై స్థానిక పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఎస్ఐ సింహాచలం, సిబ్బంది సంఘటనా స్థలం వద్దకు చేరుకోగా ఘర్షణ వాతావరణం నెలకొంది. ఈ స్థలం తమ పేరున రిజిస్ట్రేషన్ అయి ఉందని పోలీసులు, అధికారులతో ప్రైవేట్ వ్యక్తులు ఘర్షణకు దిగారు. ఈ స్థలం ప్రభుత్వానిదని ఇతరుల జోక్యం వద్దని పోలీసులు గట్టిగా హెచ్చరించడంతో ఘర్షణ తాత్కాలికంగా సద్దు మణిగింది.

తప్పుడు పత్రాలు సృష్టించారు..!

ఈ ఏడాది అక్టోబర్ 21న ఇదే స్థలం వద్ద వివాదం నెలకొంది. శిథిల ప్రభుత్వ భవనాన్ని కొందరు వ్యక్తులు తొలగించి వ్యర్థాలను ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నట్టుగా స్థానికులు గమనించి, అధికారులకు సమాచారం ఇచ్చారు. ఇది ప్రభుత్వ స్థలమని తహసీల్దార్, ఎంపీడీఓలు బోర్డులు పెట్టారు. స్థలానికి రక్షణగా గోడను నిర్మించిన విషయం విదితమే. ఈ స్థలానికి కొందరు వ్యక్తులు తప్పుడు పత్రాలు సృష్టించారని తహసీల్దార్, ఎంపీడీఓలు ఎ.సింహాచలం, బి.మధుసూదనరావు తెలిపారు. ఈ తప్పుడు పత్రాలతో కోర్టుల నుంచి అనుమతులు పొంది విలువైన ప్రభుత్వ స్థలం కాజేయడానికి చూస్తున్నారన్నారు. ఈ స్థలం 40 ఏళ్ల క్రితం నుంచి ప్రభుత్వ ఆధీనంలో ఉందని, ప్రైవేట్ వ్యక్తులకు సంబంధం లేదన్నారు. తమ వద్ద రిజిస్ట్రేషన్ పత్రాలు, లింకు డాక్యుమెంట్లు ఉన్నాయని ప్రైవేట్ వ్యక్తులు వాదిస్తున్నారు. గొట్టిపల్లి రెవెన్యూలో 219-బి-వన్ సర్వే నంబర్‌లో ఉన్న 38 సెంట్లు ప్రభుత్వానిదని తహసీల్దార్, ఎంపీడీఓలు స్పష్టంచేశారు.

రహదారుల నిర్మాణం పూర్తిచేయాలి



మాట్లాడుతున్న జెడ్పీటీసీ సభ్యుడు ధర్మాన కృష్ణచైతన్య

నరసన్నపేట: నియోజకవర్గంలోని నరసన్నపేట, పోలాకి మండలాల్లో ఏపీఆర్‌ఆర్‌పీ నిధులతో చేపట్టనున్న రూరల్ రోడ్లు త్వరితగతిన పూర్తిచేయాలని పోలాకి జెడ్పీటీసీ సభ్యుడు ధర్మాన కృష్ణచైతన్య అన్నారు. పీఆర్‌ఆర్ ఇంజినీర్లతో శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. ఈ రెండు మండలాల్లోని రహిమాన్‌పురం, రావులవలస, ఉర్లాపేట గ్రామాలకు రోడ్లుతోపాటు చిక్కాలవలస పంచాయతీలో కొన్ని రోడ్ల నిర్మాణం చేపట్టాల్సి ఉందన్నారు. ఈ పనులు సంక్రాంతి లోగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నరసన్నపేట ఎంపీపీ ఆరంగి మురళి, వైఎస్సార్‌సీపీ నాయకులు చింతు రామారావు, బైరాగినాయుడు తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్ పుట్టిన రోజును ఘనంగా నిర్వహించాలి..

ఈ నెల 21న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజును నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించాలని కార్యకర్తలకు, నాయకులకు కృష్ణచైతన్య పిలుపునిచ్చారు. ప్రధాన నాయకులు, కార్యకర్తలతో మాట్లాడారు. నరసన్నపేటలో భారీ ఎత్తున సీఎం జగన్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించనున్నట్టు తెలిపారు.

అక్రమ నిర్మాణాలు చేపడితే చర్యలు



అక్రమ నిర్మాణాలను పరిశీలిస్తున్న అధికారులు

కొత్తూరు: మాకవరం-కుద్దిగాం గ్రామాలకు ఆనుకుని సర్వే నంబర్ 380లో ఉన్న కొండపై అక్రమంగా నిర్మాణాలు చేపడితే కేసులు నమోదు చేస్తామని స్థానిక తహసీల్దార్ చక్రధర్ హెచ్చరించారు. కొంతమంది అక్రమ నిర్మాణాలు చేపడుతున్నట్టు తహసీల్దార్‌కు స్థానికులు ఫిర్యాదు చేశారు. తహసీల్దార్‌తోపాటు ఎస్ఐ ఎం.ఎ.అహమ్మద్ కొండ వద్ద జరుగుతున్న అక్రమ నిర్మాణాలను శనివారం పరిశీలించారు. ఎటువంటి అనుమతులు, పట్టాలు లేకుండా కొంతమంది ఇళ్లు నిర్మిస్తున్నట్టు గుర్తించారు. తదుపరి నిర్మాణాలు కొనసాగించినా, కొత్తగా నిర్మాణాలు చేపట్టినా క్రిమినల్ కేసు నమోదు చేస్తామని ఆయా గ్రామస్తులకు తహసీల్దార్ హెచ్చరించారు. అక్రమంగా నిర్మాణాలు జరగుతున్నా.. ఎందుకు నిలుపుదల చేయలేదని ఆవరం గ్రామ సచివాలయం వీఆర్వోను ప్రశ్నించారు. ఎటువంటి నిర్మాణాలు జరపకూడదని గ్రామంలో దండోరా వేయాలని వీఆర్వోను ఆదేశించారు.

నేడు ఏఎంసీ నూతన కార్యవర్గ ప్రమాణం

హిరమండలం: స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం ఆదివారం నిర్వహిస్తున్నట్టు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ దీసాల వెంకట రామకృష్ణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక సత్యనారాయణ కళ్యాణ మండపంలో మధ్యాహ్నం 3 గంటలకు ఈ కార్యక్రమం ఉంటుందన్నారు. పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు తరలి రావాలని కోరారు.


ఏసు లోక రక్షకుడు



ఫ్యామిలీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న క్రైస్తవ పెద్దలు

ఆమదాలవలస: ఏసు లోక రక్షకుడని జీసస్ ఫర్ ఆల్ జనరేషన్ మినిస్ట్రీస్ కుమానుపల్లి కుమార్ రాజా అన్నారు. ఆమదాలవలస పట్టణంలో ఓవర్ బ్రిడ్జి దారిలో ఉన్న సింధూర ధ్యాన మందిర్ (ట్రైబల్ మిషన్ చర్చ్)లో శనివారం ఆమదాలవలస మండల మున్సిపాలిటీ పాస్టర్స్ ఆధ్వర్యంలో ఫ్యామిలీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. తహసీల్దార్ గణపతిరావు క్రిస్మస్ కేక్ కట్ చేశారు. ఆమదాలవలస క్రిస్టియన్ మైనార్టీల కోసం మూడు సెంట్లు కమ్యూనిటీ హాల్ భవనం కోసం ప్రభుత్వం కేటాయించి కానుకగా ఇచ్చిందన్నారు. అనిల్ కుమార్, అరుణ్ కుమార్, చంద్ర శేఖర్, సుజాత, రాడ విజయకుమార్, జార్జ్ ముల్లర్, కృపావరం తదితరులు పాల్గొన్నారు.

సెమీ క్రిస్మస్ వేడుకలు



సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

ఎల్.ఎన్.పేట: మండల కేంద్రంలో శనివారం సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎల్.ఎన్.పేట మండలం క్రైస్తవ సంఘాల ఐక్య క్రిస్మస్ ఆరాధన కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమంలో గాజువాక చెందిన బెరియన్ తియోలాజికల్ సెమినరీ డైరెక్టర్ మేకల సుభాకర్, విశాఖపట్నంకు చెందిన సారథ క్వార్టెట్ సింగర్ సీత.ఓ.పాల్ సూర్య పాల్గొని లోకరక్షకుడైన క్రీస్తు సందేశాన్ని వినిపించారు. పాస్టర్ ఎస్.రాజు తదితరులు పాల్గొన్నారు.

శిథిల వాటర్ ట్యాంక్ తొలగింపు



ట్యాంకును తొలగిస్తున్న దృశ్యం

హిరమండలం: స్థానిక మేజర్ పంచాయతీ పరిధిలోని అంబేడ్కర్ నగర్ కాలనీలో ప్రమాదకరంగా ఉన్న రక్షిత మంచినీటి పథకానికి సంబంధించి ఓవర్ హెడ్ ట్యాంకును శనివారం తొలగించారు. దశాబ్దాల కిందట ఏర్పాటుచేసిన ట్యాంకర్ పూర్తిగా శిథిలమైంది. ఎప్పుడు కూలిపోతుందో తెలియని స్థితికి చేరుకుంది. ఇటువైపుగా రాకపోకలు సాగించేవారు భయపడుతున్నారు. కాలనీ వాసులు సైతం ఆందోళన చెందుతున్నారు. పక్కనే నూతనంగా ట్యాంకు నిర్మించారు. ఈ నేపథ్యంలో పంచాయతీ ఈఓ నరసింహారావు ఆధ్వర్యంలో శిథిల ట్యాంకును తొలగించారు. ఆ వీధి వాసులు ఊపిరిపీల్చుకున్నారు. ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

నిర్వాసితులకు సీఎం జగన్ అండ



కొత్తూరు: గునభద్ర పునరావాస కాలనీలో సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

- ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేసిన నిర్వాసితులు, పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి



కొత్తూరు: సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న తులసీవరప్రసాదరావు



ఎల్.ఎన్.పేట: సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి, నిర్వాసితులు

ఎల్.ఎన్.పేట: ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన తరువాత వంశధార నిర్వాసితుల కన్నీళ్లు అందరిని నిలిచాని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. ఎల్.ఎన్.పేట మండలంలోని శ్యామలాపురం, చిన్నకొల్లివలస, పెద్దకొల్లివలస వంశధార పునరావాస కాలనీలతోపాటు మండల కేంద్రంలో శనివారం జరిగిన పలు కార్యక్రమాల్లో ఆమె పాల్గొన్నారు. వంశధార పునరావాస కాలనీల్లో ముఖ్యమంత్రి జగన్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. నిర్వాసితులందరినీ ఆదుకునేందుకు అదనపు పరిహారం అందించామన్నారు. మిగిలి ఉన్న నిర్వాసితులకు కూడా పరిహారం చెల్లించేలా నిధులు జమచేయటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డి జ్యోతిలక్ష్మి, పునరావాస కాలనీల సర్పంచ్‌లు తొత్తడి మురళీకృష్ణ, బలగ లక్ష్మి, రెడ్డి రామారావు, రావాడ రాజేశ్వరి, పార్టీ మండల అధ్యక్షుడు పెనుమజ్జి విష్ణుమూర్తి, మాజీ ఎంపీపీ శిమ్మ సాంబశివ రావు, పార్టీ నాయకులు లుకలాపు సుధీర్, ఈగల దిన్నారావు, గేదెల శ్రీనివాసరావు, రెడ్డి సీతారాం, తలసముద్రం శోభన్‌బాబు, ముద్దాడ లక్ష్మణరావు, ఎల్ల జనార్దన తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సీఎం జగన్..

కొత్తూరు: జిల్లా ప్రజలకు సర్వం త్యాగం చేసిన వంశధార నిర్వాసితులకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. మండలంలోని మెట్టూరు, గునభద్ర నిర్వాసిత కాలనీల్లో సీఎం జగన్ చిత్రపటాలకు నిర్వాసితులతో కలిసి క్షీరాభిషేకం చేశారు. అదనపు పరిహారం మంజూరు కావడం పట్ల ఎమ్మెల్యేకు నిర్వాసిత సంఘం నేతలు, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి బూర్లె శ్రీనివాసరావు, సర్పంచ్ సాదులబాబు సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం జగన్ ఇచ్చిన హామీ మేరకు అదనపు పరిహారం కింద రూ. 216.71 కోట్లను నిర్వాసితుల ఖాతాలకు నేరుగా జమ చేశారన్నారు. గతేడాది 169.43 కోట్లు, రెండో విడతగా రూ.43.93 కోట్లు జమ చేసిందుకు సీఎం జగన్ చర్యలు తీసుకున్నారన్నారు. స్థానిక నాయకులు సొంట్యాన తమ్మినాయుడు, పిన్నింటి షణ్ముఖరావు, పార్టీ మండల కన్వీనర్ సారిపల్లి ప్రసాదరావు, జెడ్పీటీసీ సభ్యురాలు కాయక భాగ్యవతి, సీపీఎస్ డైరెక్టర్ చింతాడ సూర్యనారాయణ, పార్టీ నాయకులు కె.వెంకటరావు, మకం పూర్ణ, గండివలస ఆనందరావు, లోతుగెడ్డ తిరుపతిరావు, పంకజనాద్, యర్రంకి వెంకటరావు, రాడ రాజు, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

నిర్వాసితుల త్యాగాలకు గుర్తింపు

కొత్తూరు: వంశధార నిర్వాసితుల త్యాగాలను సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి గుర్తించారని వైఎస్సార్‌సీపీ జిల్లా కోశాధికారి, వైస్ ఎంపీపీ లోతుగెడ్డ తులసీవరప్రసాదరావు అన్నారు. మెట్టూరు బిట్-2 ఆర్ఆర్ కాలనీలో సీఎం జగన్ చిత్రపటానికి నిర్వాసితులతో కలిసి క్షీరాభిషేకం చేశారు. నిర్వాసితులు కొయిలాపు సంజీవరావు, పెద్దకోట శ్రీరాములు, బర్రి రాజారావు, గవర ఉమా మాస్టార్, బి.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

చిత్రలేఖనం పోటీల్లో ప్రతిభ



గణేష్‌కు బంగారు పతకం, ప్రశంసాపత్రాన్ని అందజేస్తున్న హెచ్‌ఎం అన్నాజీరావు

పాతపట్నం: ఉత్తరప్రదేశ్‌లోని బరైలీకి చెందిన కళారత్నం ఫౌండేషన్ ఆఫ్ ఆర్ట్ సొసైటీ ఆధ్వర్యంలో (ఆన్‌లైన్‌లో) నిర్వహించిన చిత్రలేఖనం పోటీల్లో పాతపట్నంకు మండలంలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న సవర గణేష్ జాతీయ స్థాయిలో అవార్డు సాధించాడు. ఈ పోటీల్లో పలు రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. గిరిజన సంస్కృతిపై గణేష్ వేసిన చిత్రం బంగారు పతకం సాధించింది. గణేష్‌కు బంగారు పతకం, ప్రశంసా పత్రాన్ని హెచ్ఎం టి.అన్నాజీరావు శనివారం అందజేశారు. గణేష్‌ను హెచ్ఎం, ఉపాధ్యాయులు టి.అబ్బాయి, ఎన్.రాజు, గ్రామస్తులు తదితరులు అభినందించారు.

సైన్స్ ప్రాజెక్టులతో విజ్ఞానం



ఎంపికైన ప్రాజెక్టులతో విద్యార్థులు, ఎంఈఓ, ఉపాధ్యాయులు

ఆమదాలవలస: సైన్స్ ప్రాజెక్టుల తయారీతో విద్యార్థుల్లో సృజనాత్మకత అవడుతుందని ఎంఈఓ జి.రాజేంద్రప్రసాద్ అన్నారు. ఆమదాలవలస ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం, హెచ్ఎం కె.ఎ.రామలు అధ్యక్షతన శనివారం మండలస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. వివిధ పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులు 66 ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఆమదాలవలస ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన గ్రూప్ విభాగం నుంచి ఎన్.సాయిగణేష్, బి.డీకె ప్రదర్శించిన ఇంకుబేటర్, వ్యక్తిగత విభాగంలో తొగరాం పాఠశాలకు చెందిన కె.వరణేజ ప్రదర్శించిన ప్రొటెక్ట్ డ్రైవర్స్ ఫ్రమ్ రెయిన్, టీచర్ విభాగంలో దుంతాడకు చెందిన ముప్పిడి హేమంత్ సాయి ప్రదర్శించిన లైఫ్ సేఫ్టీ స్టిక్ ఫర్ పార్సర్ ప్రాజెక్టులు ఉత్తమంగా నిలిచాయని ఎంఈఓ తెలిపారు. ఈ కార్యక్రమానికి న్యాయనిర్ణేతగా హెచ్ఎం దసుంయి, దండ్రుమోళీ, ప్రసాద్‌రావు వ్యవహరించారు. జిల్లా సమగ్ర శిక్ష పరిశీలకులు పేడాడ ప్రభాకరరావు, మండలంలోని 14 ఉన్నత పాఠశాలల సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రతిభా పరీక్షలతో గుర్తింపు



విజేతలతో హెచ్ఎం విశ్వేశ్వరరావు, గీతా సత్సంగం సభ్యులు

జలుమూరు: ప్రతిభా పరీక్షలతో విద్యార్థులకు గుర్తింపు ఉంటుందని గీతా సత్సంగం సభ్యులు, శ్రీముఖలింగం ఉన్నత పాఠశాల హెచ్ఎం విశ్వేశ్వరరావు అన్నారు. శ్రీముఖలింగం ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం నిర్వహించిన ప్రతిభా పరీక్షల్లో ఏడు మండలాల నుంచి 19 ఉన్నత పాఠశాలలకు చెందిన 120 మంది విద్యార్థులు హాజరయ్యారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ బి.హర్షిత్ (ఎచ్చెర్ల), జి.జ్యోత్స్న (శ్రీముఖలింగం), సిహెచ్ సంజన (కరజాడ మోడల్ స్కూల్)తోపాటు ప్రోత్సాహక బహుమతి డి.దిల్లేశ్వరరావు (పొందూరు)కు అందించారు.

రీ సర్వేతో మేలు

పాతపట్నం: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర భూ రీసర్వేపై రైతులకు పూర్తి అవగాహన ఉండాలని తహసీల్దార్ రవిచంద్ర అన్నారు. మండలంలోని గురండి గ్రామంలో రీ సర్వే, ఓఆర్ రికార్డులపై శనివారం గ్రామసభ నిర్వహించారు. పాత రికార్డుల్లో పేర్లు కుటుంబ సభ్యులవి ఉంటాయని, ఇప్పుడు మీ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. మండల సర్వేయర్ రామగణపతి, రీ సర్వే ఆర్ఐ సునిల్‌కుమార్, సవిరిగాన శ్రీనివాసరావు, గ్రామ సర్వేయర్ ఖాన్, వీఆర్వోలు, బోరుభద్ర, గురండి గ్రామాల రైతులు పాల్గొన్నారు.